ప్రజాశక్తి
శుక్రవారం 27 జనవరి 2023
5
విజయనగరం

జెండాను ఆవిష్కరించిన ఎంపిటిసి భర్త

ఆగ్రహించిన గ్రామస్తులు

ప్రజాశక్తి - లక్కవరపుకోట

గణతంత్ర దినోత్సవంలో భాగంగా రంగారాయపురం సచివాలయంలో సంతపేట ఎంపిటిసి కె.సత్యవతి భర్త జగ్గన్నదొర గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీంతో ఒక్కసారిగా గ్రామస్తులు ఆగ్రహించారు. అదే సమయంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును గ్రామానికి చెందిన పినిశెట్టి సత్యారావు, సాయిరాం ఆధ్వర్యంలో ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు చేపట్టాల్సిన కార్యక్రమంలో ఏ అర్హతతో ఎంపిటిసి భర్త జెండాను ఎగురవేశారని నిలదీశారు. అందుకు కారకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు తక్షణమే సచివాలయ కార్యదర్శి రాజకుమార్‌ను పిలిపించి మందలించారు. ఎఎస్ఐ యువరాజు, మహిళా కానిస్టేబుల్ ఉమ అక్కడికి చేరుకుని, సర్దిచెప్పారు. కార్యదర్శిని వివరణ కోరేందుకు 'ప్రజాశక్తి' ప్రయత్నించగా అప్పుడే సచివాలయానికి రావడం వల్ల తనకేమీ తెలియదంటూ బదులిచ్చారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సూర్యకుమారి

జెండా వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్‌పి

"విశ్వమంతటికీ అనుసరణీయమైన మహాకవి గురజాడ పలుకులను స్ఫూర్తిగా తీసుకొని సమాజ పురోభివృద్ధిలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాను అన్నివిధాలా అభివృద్ధి దిశగా నడిపించేందుకు కృషి చేస్తున్నాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి ఎదురైన ఆటంకాలన్నీ దాదాపు తొలగిపోయాయి. ఎయిర్‌పోర్టు కోసం సుమారు 2,771 ఎకరాల భూసేకరణ పూర్తికావడంతో త్వరలో శంకుస్థాపన చేసేందుకు జిల్లాయంత్రాంగం సమాయత్తమవుతోంది. ట్రైబల్ యూనివర్సిటీ కోసం దత్తిరాజేరు, మెంటాడ మండలాల్లో 561ఎకరాల భూసేకరణ దాదాపు పూర్తికావస్తోంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికోసం భూసేకరణ ప్రక్రియ మొదలయ్యింది. జాతీయ రహదారులు, కొత్తరైల్వే లైన్లుకోసం భూసేకరణ పూర్తిచేయడంతో నిర్మాణపనులు మొదలయ్యాయి."

– గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సూర్యకుమారి

దేశభక్తి గేయానికి విద్యార్థినుల ప్రదర్శన

స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు

అన్ని రంగాల్లోనూ.. అభివృద్ధికి కృషి

గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ సూర్యకుమారి

ప్రజాశక్తి-విజయనగరం ప్రతినిధి

జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తున్నామని కలెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. ప్రభుత్వం ఇందుకనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని వివరించారు. ఆయా పథకాలను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు అహర్నిశలూ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 74వ గణతంత్ర వేడుకల్లో భాగంగా స్థానికపోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జాతీయజెండాను ఎగురవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా అభివద్ధి, ప్రగతిపై ప్రసంగించారు. ఆమె మాటల్లోనే..

ఉపాధి హామీ పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో వేతనాల రూపంలో రూ.285.59కోట్ల రూపాయలు చెల్లించడంద్వారా విజయనగరం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. మెటీరియల్ కాంపోనెంట్ పనుల్లో కూడా మన జిల్లా రికార్డు సృష్టించింది. చిట్టిగురువులు కార్యక్రమం ద్వారా జిల్లాలో సగటు అక్షరాస్యత 58.89శాతం నుంచి దశలవారీగా 94 శాతానికి పెంచాం.

రైతన్న శ్రేయస్సు కోసం రాష్ట్రప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ప్రకృతి అనుకూలత వల్ల ఈ ఏడాది సాగు విస్తీర్ణం 92,944 హెక్టార్లకు విస్తరించింది. గత 15 ఏళ్లలోఎన్నడూ లేనంతగా ఎకరాకు 2,110 కేజీ సగటు దిగుబడితో సుమారు 4.63 లక్షల టన్నుల వరి దిగుబడి వచ్చింది.

"విజయనగరం, పార్వతీపురం, మన్యం జిల్లాల్లోని 1,95,221 ఎకరాలకు సాగునీరు అందించే తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు కుడిప్రధాన కాలువ ద్వారా మరో 15వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించేందుకు, రూ.137 కోట్లతో గజపతినగరం బ్రాంచ్ కెనాల్ పనులు జోరుగా జరుగుతున్నాయి. డిస్ట్రిబ్యూటరీస్ నెట్‌వర్కు నిర్మాణ పనుల కోసం, రాష్ట్రప్రభుత్వం బడ్జెట్లో 126.61 కోట్ల రూపాయలను ఈ ఏడాది బడ్జెట్‌లో కేటాయించింది."

జిల్లాలో సుమారు 27,664 మంది రైతులు ప్రకతి సేద్యాన్ని చేస్తున్నారు. జిల్లాలో చిరుధాన్యాల వినియోగాన్ని, సాగును పెంచేందుకు కృషి చేస్తున్నాం. సంచార పశు ఆరోగ్య సేవ కింద ప్రతీ నియోజకవర్గానికి అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఒక సంచార పశు వైద్యశాలలను మంజూరు చేసి, గ్రామాల్లోనే పశువైద్యాన్ని అందిస్తున్నాం. 1962 టోల్ ఫ్రీ నంబరు ద్వారా రైతు గుమ్మం వద్దకే అంబులెన్సు సేవలను అందిస్తున్నాం.

జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష కార్యక్రమం ద్వారా భూముల సమగ్ర సర్వేను చేపట్టింది. ఇప్పటివరకు 807 గ్రామాల్లోని 2,796.79 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో డ్రోన్ సర్వే పూర్తి అయ్యింది. ఈ ఉగాది నాటికి జిల్లాలో 34,505 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి, గృహ ప్రవేశాలు నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ లక్ష్యంలో ఇప్పటికే 18,657 ఇళ్లు పూర్తికాగా, మిగిలిన ఇళ్లనిర్మాణం చకచకా జరుగుతోంది.

"ప్రభుత్వ వైద్యకళాశాల త్వరలో సాకారం కానుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయి. దీనికోసం 3.60కోట్ల రూపాయల ఖర్చుతో భవనాలను సిద్దం చేశాం. గాజులరేగ సమీపంలో రూ.500కోట్లతో చేపట్టిన ప్రభుత్వ వైద్యకళాశాల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. జిల్లా సర్వజన ఆసుపత్రిని రూ.5 కోట్లతో ఆధునీకరించాం."

సబ్బవరం నుంచి రాయ్‌పూర్ వెళ్లే 130-సిడి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి, జిల్లాలోని 9 మండలాల్లో 52 గ్రామాల మీదుగా, 95 కిలోమీటర్లు మేర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీనికోసం సుమారు 412.44 ఎకరాల భూసేకరణ చేపట్టాం. విజయనగరం నుంచి రాజమహేంద్రవరం వరకు మన్యప్రాంతాల మీదుగా వెళ్లే 516-ఇ జాతీయరహదారి తొలిదశ పనులు విజయనగరం-బొడారా మధ్య ఇప్పటికే మొదలయ్యాయి. ప్లాస్టిక్ బ్యాగుల నియంత్రణలో మన జిల్లాను ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తో తమ వంతు పాత్ర నిర్వర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శన

నృత్యం చేస్తున్న కళాకారిణి

గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మేయర్ వి.విజయలక్ష్మి; సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ సూర్యకుమారి

ప్రదర్శనలో పాల్గొన్న రైతుసంఘాల సమన్వయ కమిటీ నాయకులు

పంటల మద్దతు ధరకు

చట్టబద్ధత కల్పించాలి

రైతుసంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యాన ట్రాక్టర్ల ర్యాలీ

ప్రజాశక్తి-బొబ్బిలి

రైతులు పండించే పంటలకు మద్దతు ధర కల్పించేందుకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి, చట్టబద్ధత కల్పించాలని రైతు సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. ఢిల్లీ పోరాటంలో రైతు సంఘాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బొబ్బిలి పట్టణంలో రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ ఢిల్లీ పోరాటంలో పంటల మద్దతుధరకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్రప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సూచన మేరకు సి2+50 ప్రకారం మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతుల రుణాలను రద్దు చేయాలన్నారు. విద్యుత్తు చట్ట సవరణ బిల్లుతో ప్రజలు, రైతులకు తీవ్ర నష్టమని, బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలన్నారు. ఉద్యమ సందర్భంగా రైతులు, రైతు సంఘం నేతలపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని కోరారు. రైతులకు పెన్షన్ రూ.5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వేణుగోపాల స్వామి ఆలయ జంక్షన్ వద్ద ట్రాక్టర్ల ర్యాలీ ప్రారంభించి రెండు కోటల మధ్య నుంచి ఎన్‌టిఆర్ బొమ్మ, గాంధీబొమ్మ, రైల్వే జంక్షన్ మీదుగా ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు ర్యాలీ చేశారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.గోపాలం, బి.రాంబాబు, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు, తెలుగు రైతు సంఘం నాయకులు కె.అప్పలనాయుడు, రైతు కూలీ సంఘం, రైతు సంఘం, కాంగ్రెస్, సిపిఐ నాయకులు ముత్యాలు, శ్రీను, త్రినాథ, తిరుపతి, మువ్వల శ్రీనివాసరావు, ఒమ్మి రమణ, ఎం.శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, కళాసీ సంఘం అధ్యక్షులు బి.అప్పలస్వామి, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, వాసు, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ల ర్యాలీ

జెండా వందనం చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి మన్మథరావు

రాజ్యాంగ విలువలు కాపాడుకోవాలి

హైకోర్టు న్యాయమూర్తి మన్మథరావు

ప్రజాశక్తి-విజయనగరం లీగల్

గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా కోర్టు అవరణలో ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.మన్మథ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల, దేశ ప్రగతికి ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగం, చట్టాలతో పాటు మానవతా విలువలు కాపాడుతూ దేశ ఔన్నత్యాన్ని పెంపొందేలా ప్రతి ఒక్కరూ దేశాభివద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రజల హక్కులు కాపాడడంలో ప్రభుత్వాల బాధ్యత మరింత శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం న్యాయమూర్తిని న్యాయవాదులంతా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన జడ్జి బి సాయి కళ్యాణ్ చక్రవర్తి ,ఇతర న్యాయమూర్తులు కె.రాధ రత్నం, షేక్ సికిందర్ భాషా, జె.శ్రీనివాస రావు, బిహెచ్ లక్ష్మికుమారి. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి. సంజీవరావు, కార్యదర్శి వై.హరికృష్ణ, బార్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు కె వి యన్ తమ్మన్న శెట్టి, కార్యవర్గ సభ్యులు చుక్క భాస్కర రావు, యువి రాజేష్, కెసిఆర్ నాయుడు తోపాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

జిఒ 1ను రద్దు చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని ● అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జీవో ఒకటిని రద్దు చేయాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని సిపిఎంజిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక బాలాజీ జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగాన్ని కాపాడాలని, జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత భారత రాజ్యాంగంపైన, ప్రజాస్వామ్య హక్కులపైన దాడులు చేస్తున్నదని అన్నారు. లౌకిక దేశమైన భారత దేశాన్ని హిందూ దేశంగా మార్చడానికి రాజ్యాంగం అడ్డు వచ్చిందని చెప్పి, రాజ్యాంగం కల్పించిన హక్కులపై దాడులు చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే జీవో నెంబర్1ని తీసుకువచ్చి ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాలరాసేందుకు పూనుకుందని అన్నారు. ప్రభుత్వాలు అనుసరించే ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడక పోతే రాజ్యాంగాన్ని, కల్పించిన హక్కులను కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకరరావు, కమిటీ సభ్యులు పి.రమణమ్మ, నాయకులు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 1 రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సిపిఎం జిల్లా నాయకులు పి.శంకరరావు, సిపిఐ జిల్లా నాయకులు ఎం.శ్రీనివాసరావు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా బొబ్బిలిలో వామపక్ష నాయకులు రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం పోరాడే హక్కు ప్రజలకు ఉందని వారు తెలిపారు. ఈ హక్కును కాలరాస్తూ జిఒ 1 తేవడం దారుణమన్నారు. జిఒ ఒకటి రద్దు చేసే వరకూ పోరాడుతామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎ.సురేష్, బలస శ్రీను, జె.రామారావు, వెంకటి, జి.శంకర్రావు పాల్గొన్నారు.

కొత్తవలస : జిఒ 1ని రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో కొత్తవలస అంబేద్కర్ జంక్షన్‌లో ఆందోళన చేశారు. సిపిఎం నాయకులు గాడి అప్పారావు, మద్దెల రమణ ఆధ్వర్యాన జిఒ కాపీలను దహనం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి చీకటి జిఒలు తీసుకురావడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు బెహరా నాగేశ్వరరావు, ముఠా యూనియన్ రమణ పాల్గొన్నారు.

విజయనగరంలో రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించని దిబ్బగుడ్డివలస సచివాలయమిదే

కార్యదర్శి నిర్లక్ష్యం..

గణతంత్ర వేడుకలకు దూరం

ప్రజాశక్తి-బొబ్బిలిరూరల్

ప్రభుత్వం ప్రతి సచివాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ కార్యదర్శి నిర్లక్ష్యంతో ఆ సచివాలయంలో రిపబ్లిక్ వేడుకలు నిర్వహించలేదు. దీంతో ఆ సచివాలయం వెలవెలపోయింది. మండలంలోని దిబ్బగుడ్డివలస గ్రామ సచివాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహించక పోవడంతో ఎంపిటిసి వెన్నెల నాగరాజు ఎంపిడిఒకు ఫిర్యాదు చేశారు. వెంటనే కార్యదర్శి కార్యాలయానికి వచ్చి ఎంపిటిసితో 'నువ్వు ఎవరు చెప్పడానికి?' అంటూ వాగ్వివాదానికి దిగారు. కానీ జెండాను మాత్రం ఎగురవెయ్యలేదు. దీనిపై ఎంపిడిఒను వివరణ కోరగా అన్ని సచివాలయాల్లో ప్రజా ప్రతినిధులను పిలిచి వేడుకలు నిర్వహించాలన్నారు.

ఆ కార్యదర్శి వివాదాస్పదుడు

దిబ్బగుడ్డివలస కార్యదర్శి.. ఆ యూనియన్ నాయకుడు. ఎప్పుడూ వివాదాస్పదుడు. ఇటీవల అదే సచివాలయానికి రీసర్వే కోసం వచ్చిన రెవెన్యూ ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో వారు ఆర్‌డిఒకు ఫిర్యాదు చేశారు. ఆర్‌డిఒ వద్ద తప్పును కార్యదర్శి అంగీకరించడంతో అప్పటికి ఆ వివాదం సద్దుమణిగింది. మళ్లీ నెల రోజుల వ్యవధిలోనే గణతంత్ర వేడుకలకు సంబంధించి నిర్లక్ష్యం వహించడం చర్చనీయాంశమైంది.

వంగర కుర్రోడు.. 'రింగ్' తిప్పాడు

జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో సత్తాచాటిన చంద్రమౌళి

ప్రజాశక్తి-దత్తిరాజేరు

లక్ష్యం ఏదైనా తపన ఒక్కటే. అందుకు లక్ష్యంగా దిశగా పాఠశాల స్థాయి నుంచి సాధన చేస్తే విజయం వరించక తప్పదని నిరూపించాడు దత్తిరాజేరు మండలం వంగర గ్రామానికి చెందిన కొల్లి చంద్రమౌళి. బొబ్బిలి ఎపి రెసిడెన్షియల్ పాఠశాలలో చంద్రమౌళి తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. పాఠశాల ప్రాయంలోనే ఆటను లక్ష్యంగా ఎంచుకొని దానికోసం తపిస్తూ సాధన చేస్తూ జిల్లాలను దాటి విజయాలను సొంతం చేసుకుంటూ... ముందుకు దూసుకుపోతున్నాడు. జాతీయ స్థాయిలో టెన్నికాయిట్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటాడు. ఈ నెల 11, 12 తేదీల్లో రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలలో ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయికి అర్హత సాధించాడు. ఈనెల 22 నుంచి 26 వరకు అనకాపల్లిలో నిర్వహించిన సబ్ జూనియర్ జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించాడు. చంద్రమౌళి తండ్రి సత్యనారాయణ మెడికల్ షాప్ నిర్వహిస్తుండగా, తల్లి గృహిణి. శిక్షకులు, రాష్ట్ర టెన్నికాయిట్ సంఘం ప్రతినిధి తవిటయ్య, ఉపాధ్యాయులు.. చంద్రమౌళికి అభినందనలు తెలిపారు.



షీల్డ్ అందుకుంటున్న కొల్లి చంద్రమౌళి

వైభవంగా మరిడిమాంబ జాతర

జాతరలో పాల్గొన్న జనం

ప్రజాశక్తి-వేపాడ

మండలం బల్లంకి గ్రామంలో మరిడిమాంబ జాతర వైభవంగా ప్రారంభమైనది. ఈ సందర్భంగా యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఎన్ఆర్ఐ గొంప కృష్ణ దంపతులు. ఎంపిటిసి గొంప తులసి దంపతులు, సర్పంచ్ బల్లంకి వరలక్ష్మి దంపతులు, పంచాయతీ కార్యవర్గ సభ్యులు పూజలు నిర్వహించారు. ఈ జాతరలో ఏర్పాటు చేసిన బండ్ల వేషాలు, బండి ప్రభ, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శృంగవరపుకోట సిఐ సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో వల్లంపూడి ఎస్ఐ రాజేష్, ఎస్.కోట, కొత్తవలస ఎస్ఐలతోపాటు 40 మంది సిబ్బందిఓ బందోబస్తు నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

పేదలందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రేగిడి

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో మహిళలు హారతిలిచ్చి ఆదరణ లభిస్తుందన్నారు. గురు వారం చిన్న లింగాలవలసలో గడప గడపకూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ అర్హులై ఉండి ఇంకా సంక్షేమ పథకాలు అందని వారికి సచివాలయాల ద్వారా అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి చదివిన విద్యార్థులకు అమ్మఒడి పథకం ద్వారా తల్లుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి ధార అప్పల నరసమ్మ, వైస్ ఎంపిపిలు టంకాల అచ్చెం నాయుడు, వావిలపల్లి జగన్మోహన్‌రావు, కెంబూరు వెంకటేశ్వరరావు, ముయిద ప్రసాదరావు, నెల్లి పెంటం నాయుడు, కె. శ్రీనివాసరావు, కింజరాపు సురేష్, కరణం శ్రీనివాసరావు, టంకాల ఉమా పాపి నాయుడు, కెల్ల మన్మథరావు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు : శంబంగి

బొబ్బిలిరూరల్ : ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేసేందుకు ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చిందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు తెలిపారు గురువారం మండలంలోని సిహెచ్ బొడ్డవలస గ్రామ సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆధార్ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గ్రామ సచివాలయాల్లోనే ఆధార్ సేవా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఆధార్ కేంద్రాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ నాయకులు శంబంగి వేణుగోపాలనాయుడు, సర్పంచ్ వెలంగిణి, ఎంపిటిసి , మాజీ సర్పంచ్ చొంగల రామకృష్ణ, వైసిపి నాయకులు దుల్వి నాయుడు, త్రినాథ పాల్గొన్నారు.

వేడుకగా వసంత పంచమి

నెల్లిమర్ల : వసంత పంచమి సందర్భంగా గురువారం నెల్లిమర్ల నగర పంచాయతీలో గల శ్రీ ఆదిత్య విద్యాలయం ఆవరణలో ఉన్న శ్రీ విగ్నేశ్వర సహిత లక్ష్మి సరస్వతి మందిరంలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులందరి చేత కుంకుమ పూజలు, నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ డాక్టర్ వి. సూరిబాబు, హెచ్‌ఎం అమృత మాట్లాడుతూ ఏటా వసంత పంచమి రోజున స్కూల్ ఆవరణలో నెలకొల్పిన శ్రీ విగ్నేశ్వర సహిత లక్ష్మీ సరస్వతి మందిరంలో కుంకుమ పూజలతో పాటు నూతన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆనంద్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డైరెక్టర్, మేనేజర్, తదితరులు

ఆనంద్‌కు అభినందనల వెల్లువ

రామభద్రపురం : విశాఖ డెయిరీ నూతన చైర్మన్‌గా గురువారం బాధ్యతలు చేపట్టిన ఆడారి ఆనంద కుమార్‌కు స్థానిక యూనిట్ పరిధిలో బోర్డు డైరెక్టర్ అమ్మలు, మేనేజర్ రామచంద్రరావు ఆధ్వర్యంలో సూపర్వైజర్లు, సిబ్బంది, అన్ని సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రూపు లీడర్లు అభినందనలు తెలిపారు. తండ్రి తులసీరావు బాటలో నడిచి రైతు శ్రేయస్సుకు కృషి చేస్తూ రైతుబంధుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక బోర్డ్ డైరెక్టర్ శంబంగి అమ్మలు మాట్లాడుతూ మాజీ చైర్మన్ తులసీరావు మరణం పాడి రైతులకు తీవ్ర విచారాన్ని మిగిల్చిందని, ఆయన ఆశయాల సాధన ఆనంద్ కుమార్‌తోనే సాధ్యమని తెలిపారు.

పుస్తకాలు పంపిణీ

వేపాడ : వీలుపర్తి పంచాయతీ వెల్దాం పాఠశాలలో విద్యార్థులకు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ వి.సంపత్ కుమార్ ఆధ్వర్యాన పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెక్రెటరీ వరగాల సతీష్, ట్రెజరర్ కూర నారాయణ, కూర మహేష్ పాల్గొన్నారు.

నేడు వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ

భోగాపురం : మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం మధ్యాహ్నం వికలాంగులకు పరికరాలను ఎంపిపి ఉప్పాడ అనూష చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు భవిత కేంద్రం కోఆర్డినేటర్ డివి రమణ రాజు తెలిపారు. ట్రై సైకిల్ 1, వీల్ చైర్స్ 3, వినికిడి యంత్రాలు2, సిపి చైర్స్ 2, అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ బంగారయ్య, ఎంఇఒ రమణమూర్తి కూడా హాజరవుతారని అన్నారు.

నేటి నుంచి ఖోఖో, కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలు

విజయనగరం టౌన్ : శుక్రవారం నుంచి రెండు రోజులు పాటు స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో కంచెర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖోఖో, కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయి. రెండు రోజుల పోటీలకు రాజీవ్ క్రీడా ప్రాంగణంలో కోర్టులు వేసి నిర్వాహకులు సిద్ధం చేసారు. ఖో ఖో, కబడ్డీ అసోసియేషన్‌ల సహకారంతో ఈ పోటీలు జరగనున్నాయి. ఇప్పటికే ఆయా జిల్లాల జట్లు విజయనగరం చేరుకున్నాయి.

నేరాలు ఘోరాలు

గాయపడిన డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-బొబ్బిలి

మండలంలోని గున్నతోటవలస సమీపంలో ఈనెల 21న జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడిన ఆటోడ్రైవర్ అల్లు శ్రీను(43) బుధవారం రాత్రి మరణించాడు. విశాఖలో ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. గున్నతోటవలస నుంచి ప్రయాణికులను ఆటోలో తీసుకుని రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా ఉర్దూ పాఠశాల సమీపంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడడంతో ఆరుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దరు తీవ్రంగా గాయపడడంతో విజయనగరంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. శ్రీను పరిస్థితి విషమంగా మారడంతో విశాఖ తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించాడు. ప్రమాదంలో గాయపడిన మరో మహిళా గొడబల్ల నాగమణి చేతికి ప్రయివేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేశారు. శ్రీనుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

6 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

భోగాపురం : మండలంలోని రామచంద్ర పేట, ముంజేరు, కంచేరు పరిసర ప్రాంతాలలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను భోగాపురం పోలీసులు గురువారం పట్టుకున్నారు. పేపర్స్ కూడా సక్రమంగా లేవని, ఇసుక అక్రమంగా తరలిస్తుండటంతో సిబ్బందితో వెళ్లి ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఏఎస్ఐ తవుడు తెలిపారు. వీరి పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు

ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సూర్యకుమారి ప్రశంసాపత్రాలను అందించారు. ప్రశంసాపత్రాలు పొందిన అధికారులు, ఉద్యోగుల్లో కొందరు..



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న జెడ్‌పి సిఇఒ అశోక్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఉమాశంకర్, డిఆర్‌డిఎ పీడీ కళ్యాణచక్రవర్తి, డిఎంహెచ్‌ఒ రమణకుమారి, డిఎస్‌ఒ మధుసూదనరావు, డిఇఒ లింగేశ్వర్‌రెడ్డి, ట్రాన్స్ కో ఎస్ఇ నాగేశ్వరరావు, డిపిఒ నిర్మలకుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ కవిత, జిల్లా మలేరియా అధికారి తులసి, జిల్లా ఆడిట్ అధికారి అరుణకుమారి, ఆర్‌డిఒ సూర్యకళ, సివిల్ సప్లై డిఎం మీనాకుమారి, ఎస్‌డిసి సుదర్శనదొర, సంతకవిటి తహశీల్దార్ సులోచన, డెంకాడ ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ప్రవీణ్, లైబ్రేరియన్ వై.మహేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఎ కుమారస్వామి, ఎ.విజయలక్ష్మి తదితరులు

మువ్వన్నెల జెండా రెపరెపలు

ప్రజాశక్తి విలేకర్ల బృందం

జిల్లా వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

బొబ్బిలి : పట్టణంలో వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే శంబంగి, మున్సిపల్ చైర్మన్ సావు మురళీకృష్ణ, కమిషనర్ శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్‌లో డిఎస్‌పి బి.మోహనరావు జెండాను ఆవిష్కరించారు. రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాను మాజీ సైనిక ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.అప్పారావు ఆవిష్కరించారు. చిన్నారులు భరతమాత, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వేషధారణలో ఆకట్టుకున్నారు.

బొబ్బిలిరూరల్ : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎన్.రాజారావు, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎ.భాస్కరరావు జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు, ఎంపిపి శంబంగి లక్ష్మి గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు.

బాడంగి : ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ అక్కరావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బాలమురళీకృష్ణ, స్టేషన్‌లో ఎస్ఐ జయంతి, ఎరుకులపాకలు గ్రామంలో ఎంపిటిసి పాలవలస గౌరు, సర్పంచ్ పార్వతి, గ్రంథాలయంలో దుర్గాప్రసాద్, హైస్కూల్లో హెచ్‌ఎం త్రినాథరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఎంపిపి బోగి గౌరి, జెడ్‌పిటిసి రామారావు, తెంటు మధుసూదనరావు, వైస్ ఎంపిపి సింగిరెడ్డి భాస్కరరావు, మరిపి శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం : తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గణపతి రావు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రమామణి, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ సురేంద్ర నాయుడు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

కొత్తవలస : తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎం.ప్రసాదరావు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ వై.పద్మజ, స్టేషన్లో ఎస్ఐ వీరజనార్దన్, కోర్టులో మెజిస్ట్రేట్ సూర్య కిరణ్‌శ్రీ పతాకావిష్కరణ చేశారు. వాగ్దేవి విద్యాసంస్థల వద్ద తహశీల్దార్ ప్రసాదరావు, కొత్తవలస మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద ఇఒ సిహెచ్ కన్నబాబు, కంటకాపల్లి పంచాయతీలో కార్యదర్శి మాధవి లత జెండావిష్కరించారు. కార్యక్రమంలో కొత్తవలస, కంటకాపల్లి సర్పంచులు మచ్చ ఎర్రయ్య రామస్వామి, మదిన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ టి.రామకృష్ణ, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కె.రూపేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎం.ముకుందరావు, పిహెచ్‌సిలో సిహెచ్‌ఒ ఎంఎ నిర్మల, స్వామి వివేకానంద పాఠశాలలో ప్రిన్సిపల్ ఇల్లపు ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు.

వేపాడ : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జెడ్‌పిటిసి సేనాపతి అప్పలనాయుడు, ఎంపిటిసి గాడి గంగతల్లి, సర్పంచ్ ఎం.అర్జునమ్మ, తహశీల్దార్ ఎస్.కృష్ణంరాజు, ఎంపిడిఒ బిఎస్‌కెవెన్ పట్నాయక్, ఇఒపిఆర్‌డి సిహెచ్ సూర్యనారాయణ, పుల్లంపూడి ఎస్ఐ రాజేష్, డిటి సన్యాసినాయుడు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యాలయం ఎదురుగా ఉన్న రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అధికారులు కనీసం పూలమాల వేయడం మరిచిపోయారు.

శృంగవరపుకోట : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం



బొబ్బిలి : గాంధీచిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

వద్ద తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎంపిడిఒ, కౌముది గ్లోబల్ స్కూల్లో ప్రిన్సిపల్ శాంతి మహంతి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి ఎస్.వాణి, గౌరీ విద్యానికేతన్ పాఠశాలలో డాక్టర్ త్రినాథరావు, ఆర్‌టిసి డిపోలో మేనేజర్ కె.రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గుర్ల : ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ కల్యాణి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ పద్మావతి, పిహెచ్‌సి వద్ద డాక్టర్ చెన్నెలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్‌పిటిసి సీర అప్పల నాయుడు, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, బెల్లాన బంగారు నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పూసపాటిరేగ : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఐ. బాస్కరావు జెండా ఎగరవేసారు. బిఎల్‌ఓలుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలును అందజేసారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ జి .రామారావు జెండా ఎగరవేసి అన్ని శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది ఉద్యోగులను ఎంపిక చేసి ప్రశంసా పత్రంతో పాటు మెమెంటోలను బహుకరించారు. కార్యక్రమంలో ఎంపిపి మహంతి కళ్యాణి, జెడ్‌పిటిసి మహంతి సీతాలక్ష్మి, వైసిపి యువజన నాయకులు మహంతి శ్రీనువాసరావు, సర్పంచ్ టొంపల సీతారాం, ఇఒపిఆర్‌డి డి. శ్రీనివాసరావు, ఎస్ఐ ఎ. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వంగర: స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ డి. ఐజాక్ జండా ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద సూపరింటెండెంట్ లోపింటి త్రినాధరావు జెండా ఎగరవేశారు. స్థానిక వివేక మాస్టర్ మైండ్ పాఠశాల వద్ద విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన పలువుర్ని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉత్తరవెల్లి సురేష్ ముఖర్జీ, నాయకులు కరణం సుదర్శన్ రావు, మాజీ జెడ్‌పిటిసి బొత్స వాసుదేవరావు నాయుడు. ఎంఇఒ దుర్గారావు పాల్గొన్నారు.

భోగాపురం: గణతంత్ర్య వేడుకల్లో భాగంగా కెజిబివి, మోడల్ స్కూలు, జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఎంపిడిఒ డి. బంగారయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం వైసిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ, సచివాలయం కన్వీనర్ గోపి, పడాల భాను, ఎంఇఒ రమణమూర్తి చేతుల మీదగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోరాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.

నెల్లిమర్ల: ఎంపిడిఒ జి.గిరిబాల, తహశీల్దార్ కె.వి.రమణ రాజు, నగర పంచాయతి కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్ ఆయా కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. జరజాపు పేట జెడ్‌పి ఉన్నత పాఠశాల, బాలికొన్నత పాఠశాల, డైట్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా తహశీల్దార్ కె.వి. రమణ రాజు, ఎస్ఐ పి. నారయణ రావు ఉత్తమ అధికారులుగా కలెక్టరు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజినీ, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు చిక్కాల సాంబ శివరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గరివిడి: స్థానిక అవంతీస్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్.వి. జాషువా జయప్రసాద్ అధ్యక్షతన గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఎఒ జి.అనిల్ కుమార్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డెంకాడ: నాతవలస టోల్ ప్లాజా వద్ద ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డిడి స్వరూప రాణి, ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆదిలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆదినారాయణ, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ రొంగలి కనక సింహాచలం, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మహేష్ జెండాను ఎగురవేశారు.

ఎంవిజిఆర్‌లో: ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌సిసి కవాతు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎల్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, సిబ్బందితో కలిసి 2 కిలో మీటర్ల ఫిట్ ఇండియా పేట్రియాటిక్ రన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్‌సిసి కెప్టెన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ షణ్ముఖరావు, స్టూడెంట్స్ డీన్ ఎస్. మోహన్ కుమాం విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని అందించాలి : జెసి

విజయనగరం : భావి తరాలకు రాజ్యాంగ స్ఫూర్తిని అందించాలని, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పిలుపు నిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా, కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని గురువారం ఆవిష్కరించారు. గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ ఎం.గణపతిరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు సూర్య నారాయణ, పద్మలత, ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి, డిఇఒ లింగేశ్వర రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి త్రినాథస్వామి, సర్వే శాఖ ఎడి త్రివిక్రమరావు, కలెక్టరేట్ ఎఒ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస.. జెండావందనం చేస్తున్న అధికారులు

ఆర్మ్డ్ రిజర్వుడు కార్యాలయంలో ..

గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా ఆర్మ్డ్ రిజర్వు కార్యాలయంలో మనంగా జరిగాయి. ఎస్‌పి ఎం.దీపిక ముఖ్య అతిధిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ భారతదేశాన్ని విదేశీయుల దాస్య శృంఖలాల నుండి రక్షించేందుకు ఎంతో మంది తమ ప్రాణాలను తృణ ప్రాయంగా విడిచిపెట్టారన్నారు. కార్యక్రమంలో పలువురు డిఎస్‌పిలు, సిఐ లు, ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న శార్వాణీ పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో ఎస్‌పి జాతీయజెండా ఎగురవేశారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను, ప్రశంసా పత్రాలు అందజేశారు.

కోరుకొండ సైనిక్ స్కూల్‌లో

కోరుకొండ సైనిక స్కూలులో కల్నల్ అరుణ్ ఎం కులకర్ణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి, యుద్ధ వీరులకు నివాళు లర్పించారు. అనంతరం 450 మంది ఎన్‌సిసి క్యాడెట్‌లు పాల్గొన్న ఆకట్టుకునే సెరిమోనియల్ పరేడ్‌ను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా తరగతుల్లో డ్రిల్‌లో బెస్ట్‌గా నిలిచిన క్యాడెట్‌లకు అవార్డులను అందజేశారు. సంస్థకు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా సిబ్బందికి ప్రశంసాపత్రాలు, నగదు పురస్కారాలు అందించారు.

విజయనగరం కోట: జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి ఎన్. లలిత మువ్వెన్నల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో ప్రిన్సిపాల్ జెండా ఎగురవేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సుంకర సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, వాకాడ రమణప్పరెడ్డి, గుజ్జురాజు చంద్రశేఖర్, రవి, స్టేట్ మైనార్టీ వైస్ చైర్మన్ షరీఫ్ పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న సిబ్బందితో కమిషనర్

నగర పాలక సంస్థ కార్యాలయంలో ..

విజయనగరం టౌన్ : గణతంత్ర దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతిదేవి తదితరులు హాజరయ్యారు. సహాయ కమిషనర్ ప్రసాద రావు,పలు డివిజన్ల కార్పొరేటర్లు కనకల నాగవల్లి, ఆల్తి సత్యకుమారి, పొట్నూరు శ్రీనివాసరావు, ఇఇ శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన విశ్వవిద్యాలయంలో

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ ఆచార్య తేజస్వి కట్టిమని జాతీయ జెండా ఎగురవేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫోర్టు సిటీ స్కూలులో..

ఫోర్టుసిటీ పాఠశాలలో గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు తెలియ జేసే దేశభక్తిని నృత్యాన్ని ప్రదర్శించారు. ఇంగ్లీషు ఒలింపియాడ్ ఎగ్జామ్లో బంగారు పతకాలు పొందిన విద్యార్థులకు, నేషనల్ డ్రాయింగ్ పోటీల్లో బంగారు, కాంస్య, రజిత పతక కాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల చైర్మన్ కె.ఎ.పి. రాజు (శివ), పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యాన..

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జనసేన పార్టీ నాయకుడు గురాన అయ్యాలు అన్నారు.. స్థానిక జిఎస్‌ఆర్ కాంప్లెక్స్‌లో గురాన అయ్యాలు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాటం అశ్విని తదితరులు పాల్గొన్నారు.

డిసిఎంఎస్ కార్యాలయంలో...

డిసిఎంఎస్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ బివిఎస్ సాయికుమార్, అసిస్టెంట్ మేనేజర్ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో..

సీతం ఇంజనీరింగ్ కళాశాల, డిగ్రీ కళాశాలల ఆధ్వర్యాన గణతంత్ర వేడుకలు జరిగాయి. కరస్పాండెంట్ డాక్టర్ బి.ఝాన్సీలక్ష్మి, ముఖ్యఅతిథి గొర్లె లక్ష్మణరావు, తూనిగుట్ల విజయ కుమారి, ఎ.సాయి కిరణ్ పాల్గొన్నారు. ఝాన్సీలక్ష్మి జాతీయజెండాను ఎగురవేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు, సత్య డిగ్రీ ప్రిన్సిపాల్ డా.సాయి దేవమణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

డెంకాడ : జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ